
APTEL/25/A2326

# ప్రజలకి చేరువ

సామాన్యుడి ఆయుధం




ప్రచురణ : ఆంధ్రప్రదేశ్ శుక్రవారం 14-11-2025 సంపుటి : 1 సంచిక : 70 ఎడిటర్ : కుమార్ పేజీలు : 4 వెల రు : 4/-

Ongole | Srikakulam | Vizianagarm | Visakhapatnam | Rajahmundry | Kakinada | Elugu | Vijayawada | Guntur | Kurnool | Kadapa | Chittore | Warangal | Srikakulam | Hyderabad | Mehabubanagar



# పండగ వాతావరణం లో పదవుల స్వీకారం









- టిడిపిలో పదవుల పండుగ
- పదవుల కేటాయింపు పై ఎమ్మెల్యేకు అభినందనలు

**కనిగిరి ప్రజలకి చేరువ ప్రతినిధి**

పండగ వాతావరణం లో టిడిపి పదవుల ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని నిర్వహించారు. నిష్పక్షపాతంగా కష్టపడే వారిని గుర్తించి పదవులను కేటాయించినందుకు ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డికి అభినందనలు వెల్లువెత్తుతున్నాయి.కనిగిరి నియోజకవర్గంలో టీడీపీ కొత్త పదవుల ప్రమాణ స్వీకార కార్యక్రమం గురువారం ఘనంగా నిర్వహించారు.కనిగిరి నియోజకవర్గంలో తెలుగు దేశం పార్టీకి నూతనంగా నియమితులైన మండల, క్లస్టర్, యూనిట్, గ్రామ, బూత్ కమిటీ సభ్యులతో ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కార్యక్రమానికి పండుగ వాతావరణం నెలకొంది. పార్టీ జెండాను ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి నాయకులతో కలిసి ఆవిష్కరించి, అనంతరం కొత్తగా నియమితులైన నాయకులతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కార్యకర్తలే తెలుగుదేశం పార్టీకి ప్రాణం, బలం. క్రమశిక్షణతో పనిచేస్తే ప్రతి ఒక్కరికీ భవిష్యత్తులో సముచిత స్థానం లభిస్తుంది. పార్టీ పటిష్టత కోసం కిందస్థాయి కమిటీలు మరింత చురుకుగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు.మండల, క్లస్టర్, యూనిట్, గ్రామ, బూత్ స్థాయి కమిటీలకు పదవులు ఇవ్వడం ద్వారా పార్టీ శక్తి పునరుద్ధరణ దిశగా అడుగులు వేస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. ప్రతి గ్రామంలో ప్రజల సమస్యలపై సకాలంలో స్పందించాలి, పార్టీ సిద్ధాంతాలను ప్రజలకు చేర్చేలా పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, మాజీ మండల పార్టీ అధ్యక్షులు, వివిధ స్థాయి పార్టీ బాధ్యులు, మహిళా నేతలు, యువత్ఆ పాల్గొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న కొత్త కమిటీ సభ్యులు పార్టీ పట్ల విశ్వాసం, కృషి, ప్రజా సేవకు కట్టుబడి ఉంటామని ప్రమాణం చేశారు.



# దేవాలయాల హుండీ దొంగలు అరెస్ట్







**- 26 కేసుల్లో ముగ్గురు నిందితులు మైనర్లే**
**- జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా**

చోడవరం ప్రజలకి చేరువ ప్రతినిధి

అనకాపల్లి జిల్లాలో వరుస చోరీలకు పాల్పడుతూ 26 కేసుల్లో నిందితులుగా ఉన్న నలుగురు వ్యక్తులను అరెస్టు చేశారు. నిందితులను పట్టుకోవడంలో విజయం సాధించిన పోలీసులను జిల్లా ఎస్పీ అభినందించారు. సంఘటనకు సంబంధించి జిల్లా ఎస్పీ విలేకరులకు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. అనకాపల్లి జిల్లాలో ఇటీవల కాలంలో చోడవరం, బుచ్చియ్యపేట, వి.మాడుగుల, చీడికాడ, దేవరాపల్లి మండలాల్లో వరుసగా, రాత్రి వేళల్లో దేవాలయాల్లో హుండీ చోరీలకు పాల్పడుతున్న ముగ్గురు యువకులను చోడవరం పోలీస్ లు పట్టుకొని వారి వద్ద నుండి మొత్తం 26 కేసుల్లో దొంగతనాలకు గురైన 10.32 గ్రాములు బంగారం, 26 తులాల వెండి, నగదు రూ.44,218/- మొత్తం సుమారు రూ.66,418/- విలువైన చోరీ సొత్తును స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. పై కేసుల్లో ఒకరు మేజర్ కాగా, మరో ముగ్గురు మైనర్ బాలురు ఉన్నారనీనిందితులు జల్సాలకు అలవాటు పడి, దేవాలయాలను టార్గెట్ చేస్తూ, రాత్రి వేళల్లో హుండీ దొంగతనాలకు పాల్పడేవారు. నేరస్థలంలో దొరికిన ఆనవాళ్ళు ఆధారాలతో పాటు ఆధునిక సాంకేతిక పద్ధతులు వినియోగించి నిందితులను గుర్తించి పట్టుకోవడంలో అనకాపల్లి జిల్లా పోలీసులు విజయవంతమయ్యారు.బుచ్చయ్యపేట మండలం వడ్డాది గ్రామంలోని దొరబాబు కాలనీకి చెందిన రాసూరి పోతురాజు(20) తో పాటు మరో ముగ్గురు మైనర్లు ఉన్నారన్నారు. మైనర్లలో ఒకరు పరారీకాగా మిగిలిన వారిని అరెస్ట్ చేయడం జరిగిందన్నారు.నిందితులు జల్సాలకు అలవాటు, చెడు వ్యసనాలకు బానిసై, ఈ హుండీ చోరీలకు పాల్పడి, దొంగలించిన వాటిలో కొంత వారి అవసరాలు ఖర్చు చేసుకొని మిగతా డబ్బు, బంగారం, వెండిని విజయరామరాజుపేట ఏరియాలో దాచి ఉంచి, గురువారం పై ముగ్గురు బైకే పై వడ్డాది నుండి చోడవరం వైపు వస్తుండగా చోడవరం పోలీస్ వారు చోడవరం గ్రామా శివారులో గౌరిపట్నం వద్ద నిందితులను పట్టుకోవడం జరిగినది. వీరిలో మొదటి ముగ్గురు అన్ని నేరాలకు పాల్పడగా, 4వ వ్యక్తి ఒక్క నేరానికి మాత్రమే పాల్పడ్డాడు అన్నారు. వీరిపై చోడవరం పోలీస్ స్టేషన్లో-02, బుచ్చియ్యపేట-11, వి.మాడుగుల-09, చీడికాడ-02, దేవరాపల్లి-02,మొత్తం-26కేసులు నమోదయ్యాయన్నారు. ఈ కేసులను జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, దిశానిర్దేశనలో, అదనపు ఎస్పీ క్రైమ్స్ ఎల్.మోహనరావు పర్యవేక్షణలో, అనకాపల్లి సబ్ డివిజన్ డీఎస్పీ ఎం.శ్రావణి ఆద్వర్యంలో చోడవరం ఇన్స్పెక్టర్ పి.అప్పలరాజు, ఎస్సై బి.నాగకార్తీక్, ఎస్సై బి.జోగారావు పోలీస్ సిబ్బంది తో కలసి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఛేదించడం జరిగిందన్నారు, ఈ సందర్భంగా అధికారులకు ప్రశంసా పత్రాలతో అభినందించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ "ఇలాంటి సంఘటనపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అనుమానస్పద వ్యక్తులను ప్రశ్నించడం, తమ ఇంట్లో విలువైన డబ్బు, బంగారం బ్యాంకు లాకర్లో భద్రపరుచుకోవాలన్నారు. తమ ఇళ్లకు తాళాలు వేయడమే కాకుండా, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం, బయటి ప్రాంతాలకు వెళ్ళేవారు స్థానిక పోలీసులతో కలిసి ఎల్.హెచ్.ఎం.ఎస్ (లాక్డ్ హౌస్ మోనిటరింగ్ సిస్టం) సేవలు వినియోగించుకోవాలన్నారు. అలాగే అన్ని దేవాలయాల్లో తప్పని సరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, భద్రత లేదని దేవాలయాల్లో విలువైన వస్తువులు, నగదు ఉంచరాదని, యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, నేరాలపై కఠిన చర్యలు ఉంటాయని ఉంటాయని తెలియజేసారు.ఈ మీడియా సమావేశంలో జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, తో పాటు, అదనపు ఎస్పీలు ఎం.దేవ ప్రసాద్, ఎల్.మోహనరావు, అనకాపల్లి సబ్ డివిజన్ డీఎస్పీ ఎం.శ్రావణి, చోడవరం ఇన్స్పెక్టర్ పి.అప్పలరాజు, ఎస్సై బి.నాగకార్తీక్, ఎస్సై బి.జోగారావు, సిబ్బంది పాల్గొన్నారు.

## అక్రమంగా మట్టి తరలిస్తున్న ట్రాక్టర్ కు జరిమానా తహసిల్దార్. కిషోర్ లింకన్

చీడికాడ ప్రజలకు చేరువ ప్రతినిధి



అనుమతులు లేకుండా మట్టిని తల్లిస్తే చర్యలు తప్పు అని చీడికాడ తహసిల్దార్ కిషోర్ లింకను తెలిపారు.మండలంలో అక్రమంగా మట్టి తరలిస్తున్న టాక్టర్ ను సీజ్ చేసి జరిమానా విధించినట్లు తహసిల్దార్ ఎం కిషోర్ లింకన్ తెలిపారు. ఆయన గురువారం విలేకరులతో మాట్లాడుతూ చీడికాడ మండలంలో మట్టి అక్రమ రవాణా చేస్తున్న ట్రాక్టర్ నెం. ఏపీ %జా%5 ఈ క్యు 2750 %-% పట్టుకొని జరిమానా విధించడం జరిగిందన్నారు. మంచాల గ్రామానికి చెందిన మాడిన కొండలరావు ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా మట్టి తరలిస్తుండడంతో చీడికాడ వీఆర్వో వాహనాన్ని సీజ్ చేసి తహసిల్దార్ కార్యాలయంకి తరలించగా 4000 జరిమానా విధించి జరిమానా చెల్లించడంతో వాహనాన్ని విడుదల చేయడం జరిగిందని తహసిల్దార్ తెలిపారు. మండలంలో అనుమతులు లేకుండా మట్టి , గ్రావెల్ ఇసుక తరలించిన చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, తహసిల్దార్ హెచ్చరించారు. పునాదులు నింపడానికి, రోడ్లకు లేఅవుట్లకు మట్టిని గ్రావెల్ను అక్రమంగా తరలిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. ఇదే కాకుండా మండలంలో ఇసుక తీసే అవకాశం లేదని అయినప్పటికీ మండలంలో కొంతమంది ఇసుక గ్రావెల్ మట్టి ఎటువంటి అనుమతులు లేకుండా నిబంధనలకు విరుద్ధంగా తరలిస్తున్నట్లు తెలుస్తుందన్నారు. నిబంధనలను అతిక్రమించి మట్టి గ్రావెల్ ఇసుక తరలించినట్లయితే చట్ట పరంగా చర్యలు తీసుకోవడంతో పాటు వాహనాలను సీజ్ చేయడం జరుగుతుందని తహసిల్దార్ తెలిపారు.

## వరకట్న వేధింపులు తాల లేక తల్లి బిడ్డ ఆత్మహత్య..!??

చోడవరం ప్రజలకి చేరువ ప్రతినిధి







అదనపు కట్నం కోసం వేధింపులు తాళలేక బాబు తో పాటు మహిళ ఆత్మహత్య చేసుకున్న సంఘటన చోడవరంలో సంచలనం సృష్టించింది. సంఘటనకు సంబంధించి కుటుంబీకులు స్థానికులు తెలిపిన వివరాలీలాల ఉన్నాయి.అనకాపల్లి జిల్లా చోడవరం పట్టణంలో ద్వారకా నగర్ శివారు కనకమహాలక్ష్మి నగర్ లో చోటు ఘటన జరిగింది. పార్వతిపురం మన్యం జిల్లా కొమరాడ మండలం గుమ్మిడ గ్రామానికి చెందిన మదిలి వీణ (29)అదేమన్యం జిల్లాకు చెందిన పోతిరెడ్డి ఉమామహేశ్వరరావు - వీణలకు 2024 జనవరిలో ప్రేమించి పెళ్లి చేసుకున్నారు. పెళ్లి కానుక గా వీణ తల్లిదండ్రులు తమకున్న 3 ఎకరాలు భూమి అమ్మేసి పెళ్లి కాలమందు 20 లక్షలు కట్నం ఇచ్చారు. ప్రభుత్వ టీచర్ గా పనిచేస్తున్న ఉమామహేశ్వరరావుదబుచ్చయ్యపేట మండలం కేపీ అగ్రహారంలో ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా పనిచేస్తూ చోడవరంలో నివాసం ఉంటున్నారు.వీళ్ళిద్దరూ ఒక సంవత్సరం పాటు ఏ కలహాలు లేకుండా సజావుగా కాపురం కొనసాగించారు.తరువాత అదనపు కట్నం తీసుకురావాలంటూ వేధిస్తూ హింసించి శారీరకంగా మానసికంగా ఇబ్బందులకు గురి చేస్తూ ఉండేవాడనీ,తరచూ ఇద్దరు గొడవలు పడుతూ ఉండేవారని స్థానికులు అభిప్రాయాలు పరిచారు.బుధవారం ఉదయం గొడవపడి, తర్వాత ఉమామహేశ్వరరావు తన ఉపాధ్యాయ విధులకు వెళ్లిపోయాడు. సాయంత్రం విధులు ముగించుకుని ఇంటికి వచ్చి చూసేసరికి తలుపులు వేసి ఉండడం.. లోపల ఉరిపోసుకుని చనిపోయిందని సమాచారం అత్తవారింటికి తెలియజేశాడు.తన బావ వేధింపులు వల్ల తన చెల్లి చనిపోయిందని ఇలాంటి వాడిని కఠినంగా శిక్షించాలని మృతురాలి సోదరులు కోరుతున్నారు.అదనపు కట్నం కోసం వేధింపులకు గురి చేశాడని, పోలీసులు కేసు నమోదు చేసుకుని విచారణ చేపట్టారు.ఘటనా స్థలానికి అనకాపల్లి డి.ఎస్.పి శ్రావణి చేరుకొని దర్యాప్తు చేపట్టారు.ఈ క్రమంలో బుధవారం సాయంకాలం తల్లి తన బిడ్డను చంపి తను ఆత్మహత్య చేసుకున్న ఘటన గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.సభ్య సమాజం తలదించుకునేలా ఈ ఘటన చోటుచేసుకుంది.

# కమ్మవారిపల్లె, దిరిశవంచ గ్రామాలకు ట్యాంకర్ల ద్వారా నీరు సరఫరా













**- జిల్లా కలెక్టర్ రాజాబాబు**

కనిగిరి ప్రజలకి చేరువ ప్రతినిధి

కనిగిరి మండలం కమ్మవారిపల్లె, దిరిశవంచ గ్రామాలకు కూడా ట్యాంకర్ల ద్వారా మంచినీటిని సరఫరా చేసేలా చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్.పి.రాజాబాబు తెలిపారు. ఫ్లోరైడ్ ప్రభావిత ఈ గ్రామాలలో స్థానిక శాసనసభ్యులు ముక్కు ఉగ్రనరసింహారెడ్డితో కలిసి గురువారం ఆయన పర్యటించారు. ఫ్లోరోసిస్ వలన అనారోగ్యం పాలైన ప్రజలతో వారు మాట్లాడారు. ఆర్వో ప్లాంట్ ద్వారా వస్తున్న నీటిని త్రాగునీటిగా వినియోగించుకుంటున్నామని ప్రజలు చెప్పారు. అయితే అన్నం వండుకోవడానికి కూడా బోరు నీటినే వినియోగిస్తున్నట్లు తెలుసుకున్న కలెక్టర్ పూర్తిస్థాయిలో తాగునీటి అవసరాలు తీర్చేలా ట్యాంకర్లతో మంచినీళ్లు సరఫరా చేస్తామన్నారు. ఈ దిశగా తక్షణమే చర్యలు తీసుకొని, శుక్రవారం నుంచి ట్యాంకర్లు సరఫరా చేయాలని అధికారులను ఆయన ఆదేశించారు. రామతీర్థం నుంచి కూడా మంచినీరు సరఫరా చేసేలా చర్యలు తీసుకుంటామని గ్రామస్తులకు ఆయన చెప్పారు. ఫ్లోరైడ్ తీవ్రతపై త్వరగా తనకు నివేదిక ఇవ్వాలని డిఎంహెచ్వో వెంకటేశ్వర్లును కలెక్టర్ ఆదేశించారు. కాగా, ఈ గ్రామంలో మురుగునీటి నిర్వహణ కోసం మ్యాజిక్ డ్రైనేజీలు నిర్మించేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు.

### ఇది తాగునీరు కాదు.. !

అనంతరం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను వారు సందర్శించారు. ఈ ప్రాంగణంలోని బోరు నీటినే విద్యార్థులు తాగుతున్నట్లు తెలుసుకున్న కలెక్టర్ పాఠశాల ప్రధానోపాధ్యాయునిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫ్లోరైడ్ నీటిని విద్యార్థులకు ఎలా ఇస్తారని ప్రశ్నించారు. సమీపంలోని ఆర్ఓ ప్లాంట్ ద్వారా విద్యార్థులకు మంచి నీటిని సరఫరా చేయాలని ఆదేశించారు. ప్రాంగణంలోని బోరు నీటిని భోజనం ప్లేట్స్ కడుక్కోవడానికి, ఇతర అవసరాలకు వినియోగించుకోవడానికి ఏర్పాట్లు చేయాలని చెప్పారు. ' ఇది తాగునీరు కాదు అని బోరు వద్ద బోర్డు పెట్టాలని ఆదేశించారు. ఫ్లోరైడ్ నీళ్లు తాగటం వలన కలిగే అనర్థాలను విద్యార్థులకు స్వయంగా కలెక్టర్, ఎమ్మెల్యే వివరించారు. విద్యార్థులు తాగుతున్న నీరు ఎంత ప్రమాదకరమో ప్రత్యక్షంగా వారి ముందే, తరగతి గదిలోనే అధికారులు నీటి పరీక్ష చేసి చూపించారు. అవసరమైతే ఇంటి వద్ద నుంచే మంచినీళ్ల బాటిల్ తెచ్చుకోవాలని విద్యార్థులకు కలెక్టర్ సూచించారు. ఈ ప్రాంగణంలోని బోరు వాటర్ విద్యార్థులు తాగుతున్నట్లు తన దృష్టికి వస్తే కఠిన చర్యలు తీసుకుంటానని విద్యాశాఖ అధికారులను కలెక్టర్ హెచ్చరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెంట డిపిఓ వెంకటేశ్వరరావు, డీఈవో కిరణ్ కుమార్, ఆర్డిఓ కేశవర్ధన్ రెడ్డి, గ్రామీణ నీటి సరఫరా విభాగం అధికారులు, ఎంపీపీ దొంతలూరి ప్రకాశం, ఇతర ప్రజా ప్రతినిధులు, స్థానిక అధికారులు పాల్గొన్నారు.

# కోణంలో ఉచిత మెగా వైద్య శిబిరం

చీడికాడ ప్రజలకు చేరువ ప్రతినిధి



హెల్ప్ ఫుల్ హ్యాండ్స్ సామాజిక వారధి స్వచ్ఛంద సేవా సంస్థ మరియు శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి సౌజన్యంతో చీడికాడ మండలం కోనా%శీ% గ్రామంలో గురువారం మెగా ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కోనం గ్రామ ప్రజలు తో పాటు కోనా%శీ% పరిసర గ్రామాలు నుండి 70 మంది కంటి పరీక్షలుకు హాజరవ్వగ 25 మంది కంటి ఆపరేషన్ కోసం ఎంపిక అయ్యారు.ఈ కార్యక్రమంలో కోనం సర్పంచ్ సలుగు ఈశ్వరమ్మ , బోగిండమ్మ మత్స్యకార సంఘం మాజీ ప్రెసిడెంట్ తాతయ్యలు, సచివాలయం సిబ్బంది,హెల్ప్ ఫుల్ హ్యాండ్స్ సామాజిక వారధి అధ్యక్షులు ఎ.రమణ, ,శంకర్ ఫౌండేషన్ కో ఆర్డినేటర్ సతీష్ సిబ్బంది పాల్గొన్నారు.

# కనిగిరిలో కలెక్టర్ రాజాబాబు శాసనసభ్యులు ఉగ్ర నరసింహారెడ్డి సుడిగాలి పర్యటన












**- ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించిన కలెక్టర్, శాసనసభ్యులు ఉగ్ర నరసింహారెడ్డి**
**- విద్యార్థులకు బోరు వాటర్ తాగించడం తో అధికారులపై మండిపడ్డ కలెక్టర్ శాసనసభ్యులు నరసింహారెడ్డి**

**కనిగిరి : ప్రజలకి చేరువ**
మండలంలోని బడుగులేరు, బాలకోటేశ్వరపురం, కమ్మవారిపల్లి గ్రామాల్లో ప్రకాశం జిల్లా కలెక్టర్ రాజాబాబు కనిగిరి ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి తో కలిసి పర్యటించారు. బడుగులేరు గ్రామంలో ఇటీవల 9 మంది కామెర్లు వ్యాధి రావడంతో గ్రామంలో కలెక్టర్ పర్యటించి, పారిశుద్ధ్య నిర్వహణ, తాగునీటి పరీక్ష, క్లోరినేషన్ తీరుపై ఆరా తీశారు. బహిరంగంగా మలవిసర్జన చేయవద్దని ప్రజలకు కలెక్టర్ సూచించారు. ఆరోగ్య పరిరక్షణపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. గ్రామంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించిన కలెక్టర్... భోజనం నాణ్యతగా లేదని అసంతృప్తి వ్యక్తం చేసి, కుకింగ్ ఏజెన్సీ నిర్వాహకురాలని వెంటనే విధులనుంచి తప్పించాలని డిఈఓ ను ఆదేశించారు. అనంతరం మండలంలోని బాలకోటేశ్వరపురంలో ఓవర్ హెడ్ తాగునీటి ట్యాంకు స్థానిక ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి తో కలిసి కలెక్టర్ రాజాబాబు శంకుస్థాపన చేశారు. రూ.13 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న ఈ ఓవర్ హెడ్ ట్యాంక్ అనుకున్న సమయానికి పూర్తి చేయాలని ఆర్డబ్ల్యూఎస్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అనంతరం ఫ్లోరైడ్ పీడిత ప్రాంతమైన కమ్మవారిపల్లిలో కిడ్నీ వ్యాధులతో బాధపడుతున్న వారిని కలెక్టర్ పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. ఫ్లోరైడ్ ప్రాంతంలో పూర్తిస్థాయిలో ట్యాంకర్లతో మంచినీటి సరఫరా చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. నీటి సమస్యను అధిగమించేలా పక్కా ప్రణాళిక రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కనిగిరి మండలం బడుగులేరు, దిరిసవంచ, కమ్మవారిపల్లిలో గల %గ్రా% హై స్కూల్స్, అంగన్వాడీ కేంద్రాన్ని తనిఖీ చేశారు. స్కూల్ లో విద్యార్థులు త్రాగుతున్న నీటి ఏర్పాట్లు పరిశీలించి ఫ్లోరైడ్ నీటిని విద్యార్థులకు అందిస్తున్న నేపథ్యంలో కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేసి స్కూల్ విద్యార్థులకు ట్యాంకర్ల ద్వారా సురక్షితమైన త్రాగునీరు అందించాలని అధికారులను ఆదేశించారు. పాఠశాలల్లో అప్పటికప్పుడు నీటి పరీక్షలు చేయించి విద్యార్థులకు ఫ్లోరైడ్ తీవ్రత గురుంచి అవగాహన కల్పించారు. విద్యార్థులతో కలిసి కూర్చుని ఉపాధ్యాయుడు గా మారి పలు ప్రశ్నలు వేసి విద్యార్థులను ఉత్సాహపరిచారు.
9

# ఏపీకి మరోసారి భారీ వర్ష సూచన

**- బంగాళాఖాతంలో నవంబర్ 17న కొత్త అల్పపీడనం**
**- 17, 18 తేదీల్లో రాష్ట్రవ్యాప్తంగా వర్షాలు**
**- మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లవద్దని హెచ్చరిక**



**అమరావతి ప్రజలకి చేరువ ప్రతినిధి**
ఇప్పటికే ఏపీలో చలి తీవ్రతతో ప్రజలు ఇబ్బంది పడుతుండగా, వాతావరణ శాఖ మరో కీలక హెచ్చరిక జారీ చేసింది. బంగాళాఖాతంలో ఏర్పడనున్న అల్పపీడనం కారణంగా ఆంధ్రప్రదేశ్‌లో రెండు రోజుల పాటు భారీ వర్షాలు కురుస్తాయని ప్రకటించింది. నవంబర్ 17, 18 తేదీల్లో రాష్ట్ర ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది.వాతావరణ శాఖ అధికారుల అంచనా ప్రకారం, నవంబర్ 17న ఆగ్నేయ బంగాళాఖాతంలో కొత్త అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉంది. ఇది వేగంగా బలపడి వాయుగుండంగా మారే సూచనలు ఉన్నాయని, దీని ప్రభావంతో రాష్ట్రవ్యాప్తంగా విస్తారంగా వర్షాలు పడతాయని తెలిపారు. ముఖ్యంగా ఉత్తర ఆంధ్ర, కోస్తా జిల్లాలు, రాయలసీమలోని కొన్ని ప్రాంతాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు నమోదయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు.వర్షాలతో పాటు తీర ప్రాంతాల్లో గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురు గాలులు వీస్తాయని అధికారులు పేర్కొన్నారు. సముద్రం అల్లకల్లోలంగా ఉంటుందని, అలల తీవ్రత కూడా ఎక్కువగా ఉంటుందని తెలిపారు. ఈ నేపథ్యంలో మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్లవద్దని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

# సెలవులపై వెళ్లిన మాస్టర్.

- బాషా వాలంటీరే విద్యార్థులకు దిక్కు.
- రెండేళ్లుగా ఉపాధ్యాయుని నియమించని అధికారులు
- పాఠశాలవైపు కన్నెత్తి చూడని విద్యాశాఖ .



**అనంతగిరి ప్రజలకు చేరువ ప్రతినిధి**

అల్లూరి సీతారామరాజు జిల్లా,అనంతగిరి మండలం లుంగపర్తి పంచాయతీ పెద్దబిడ్డ స్కూల్ కాంప్లెక్స్ పరిధిలో గల చీడివలస గ్రామంలో జి.పి.ఎస్ పాఠశాలలో సుమారు 38 మంది పిల్లలు ఉన్నప్పటికీ పాఠశాలకు రెండు సంవత్సరాల నుంచి టీచర్ లేకపోవడంతో పిల్లలు విద్యకు పూర్తిగా దూరమవుతున్నారని గ్రామస్తులు ఆవేదన చెందుతున్నారు, గురువారం చిడిపాలెం పాఠశాలను గిరిజన విద్యార్థి సంఘం నాయకులు సందర్శించారు.అనంతరం విద్యార్థులను,పిల్లల తల్లిదండ్రులను కలిసి పాఠశాల వివరాలు,పిల్లలకు అందుతున్న విద్యా విధానం ఎలా ఉందొనని అడిగితెలుసుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..చిడిపాలెం పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యా యుడు స్టడీలీవ్ లో వెళ్లినప్పటికీ వారి స్థానంలో వేరొక ఉపాధ్యాయుల్ని భర్తీ చేయాల్సి ఉన్నప్పటికీ మండల విద్యా శాఖ అదికారులు నిమ్మకునీరెత్తి నట్లు వ్యవహరిస్తున్నరని అన్నారు,కనీసం పాఠశాలకు మండల విద్యా శాఖ ఆధికారులు పర్యవేక్షణ కూడా చేయకపోవడం చాలా బాధాకరమని ఆయా పిల్లల తల్లిదండ్రులతో పాటు తీవ్రంగా ఖండిస్తుమన్నారు.?ఈ సమస్య పై పాఠశాలను గిరిజన విద్యార్థి సంఘం నాయకులు సందర్శించగా గ్రామస్తులు వాళ్ళ గోడును వెళ్ళబుచ్చారు,తల్లీదండ్రుల మాటల్లోనే..మా పాఠశాలలో పనిచేస్తున్నటువంటి ఉపాధ్యాయుడు లేకపోవడంతో వేరొక ఉపాధ్యాయుడను రెండేళ్లుగా ఎందుకు నియమించలేదని ప్రశ్నించారు,మా గిరిజన విద్యార్థుల చదువు పట్ల అధికారులకు ఎందుకంత నిర్లక్ష్యం వహిస్తున్నారని వాపోయారు,వేరొక ఉపాధ్యాయుల్ని భర్తీ చేయకపోగా,కనీసం మండల స్థాయిలో ఉన్నటువంటి విద్యాశాఖ ఆధికారులు ఎందుకు పాఠశాలకు సందర్శించటం లేదని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. అదేవిధంగా ప్రాథమిక స్థాయిలో ఉపాధ్యాయులు లేకపోవడంతోనే డ్రాపౌట్ కు ప్రధాన కారణమని దీనికి ఎవరు బాధ్యత వహిస్తారని అన్నారు,దీని వల్ల పిల్లలు చదువు మానేసి అనేక చెడు అలవాట్లకు,వ్యసనాలకు బానిస అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేసారు.?మా పాఠశాలకు ప్రతిరోజు విధులకు హాజరయ్యే ఉపాధ్యాయుల్ని నియమించకపోతే జిల్లా కలెక్టర్,జిల్లా విద్యా శాఖ అధికారుల దృష్టికి తీసుకువెళ్తామని తెలియజేసారు.తక్షణమే సంబందించిన అధికారులు చీడిపాలెం జీ.పీ.ఎస్ పాఠశాలకు ఉపాధ్యాయుడిని నియమించాలని వారు డిమాండ్ చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో గిరిజన విద్యార్థి సంఘం నాయకులు బూడిదే మాధవరావు, బద్నాయిని చంటి, మణుగూరు బాబూజీ, గ్రామస్తులు పండన్న, ప్రేమ్ రాజ్,సురేష్ కుమార్, ధర్మారావు,విద్యార్థులు పాల్గొన్నారు.

# నర్సాపురం నియోజకవర్గం లో నూతన కమిటీల ప్రమాణస్వీకారం మహోత్సవం




**నరసాపురం...పతాక శీర్షిక న్యూస్**

నరసాపురం పట్టణంలోని తెలగ కళ్యాణ మండపంలో తెలుగుదేశం పార్టీకి సంబంధించిన నరసాపురం నియోజకవర్గ, పట్టణ, మండల, గ్రామ కమిటీలు మరియు క్లస్టర్ , యూనిట్, బూత్, వాటి అనుబంధ కమిటీల ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమం ఘనంగా నరసాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ శ్రీ పొత్తూరి రామరాజు గారి ఆధ్వర్యంలో... నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ శాసన మండలి చైర్మన్, రాష్ట్ర మైనారిటీ అఫైర్స్ అడ్వైజర్ ఎమ్.ఎ. షరీఫ్ గారు, పాల్గొన్నారు మరియు రాష్ట్ర మత్స్యకారుల అభివృద్ధి సంస్థ కార్పొరేషన్ చైర్మన్ కొల్లు పెద్దిరాజు, నరసాపురం పట్టణ అధ్యక్షులు - %ూవీజ% చైర్మన్ జక్కం శ్రీమన్నారాయణ, రాష్ట్ర అగ్నికుల క్షత్రియ సాధికార కమిటి కన్వీనర్ - మాజీ %ూవీజ% చైర్మెన్ కొప్పాడ రవీంద్రనాథ్ ఠాగూర్, రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ 31వ వార్డు కౌన్సిలర్ పాలూరి నరసింహారావు (బాబ్జీ), రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ నరసాపురం పట్టణ అధ్యక్షురాలు కొలచన శ్రీ పద్మ,నరసాపురం మండల అధ్యక్షులు వాతాడి ఉమా మహేశ్వరరావు, మొగల్తూరు మండల అధ్యక్షులు గుబ్బల నాగరాజు, సొసైటీ బ్యాంక్ అధ్యక్షులు అధికారి అనంత రామారావు, పగో. జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు డా శిరిగినీడి రాజ్యలక్ష్మి, సీనియర్ నాయకులు శంకు భాస్కర్ నాయుడు (తుమ్మా) , మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పొన్నాల నాగబాబు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ భూపతి నరేష్, నరసాపురం పట్టణ ప్రధాన కార్యదర్శి కొప్పాడి ఉమా మహేశ్వరరావు (నరేష్) నరసాపురం మండల ప్రధాన కార్యదర్శి అందే రామకృష్ణ, మొగల్తూరు మండల ప్రధాన కార్యదర్శి సత్తినేని ఉదయ్ కుమార్, మరియు నరసాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# ఉపాధ్యాయుల ఉదారత.! తీరిన వసతి కొరత.!!

- ప్రగతి పథంలో దారపల్లి ఆదర్శ పాఠశాల.

**ముంచంగి పుట్టు ప్రజలకి చేరువ ప్రతినిధి**

ఓ వైపు విధులు నిర్వహిస్తూనే ఇంకో వైపు తమ దాతృత్వం తో ఆ పాఠశాలను ప్రగతి పథంలో నడిపిస్తున్న ఆ ఉపాధ్యాయులు అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు.అల్లూరి సీతారామరాజు (పాడేరు) జిల్లా ముంచంగిపుట్టు మండలం దారపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఈ ఏడాది నుంచి ఆదర్శ పాఠశాల గా రూపుదిద్దుకుంది.80 మంది విద్యార్థులున్న ఈ పాఠశాల వసతి సమస్యతో సతమతమవుతోంది.ఈ పాఠశాల కు ఒకే ఒక్క పక్కా భవనం మాత్రమే ఉంది.గది, వరండాల్లోనే తరగతుల నిర్వహణ కొనసాగుతోంది .చాలీచాలని స్థలంలోనే ఇటు విద్యార్థులు,అటు ఉపాధ్యాయులు అవస్థలు పడుతున్నారు.ఇక్కడి వసతి సమస్య గురించి అధికారులకు విన్నవించుకున్నా ఫలితం కనబడలేదు.చేసేది లేక స్థానికంగా విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులే కొంత చొరవ తీసుకున్నారు.తలో చేయి వేసుకున్నారు.గ్రామస్తుల సహకారం తో కొంత మొత్తం నగదును సమకూర్చుకున్నారు.బడి ఆవరణలోనే రెండు చోట్ల రేకులు షెడ్లను నిర్మించారు.ప్రస్తుతం ఆయా తాత్కాలిక భవనాలు లోనే కొన్ని తరగతులను నిర్వహిస్తున్నారు. దీంతో కొంత వరకు వసతి సమస్య తీరింది. ఉపాధ్యాయులు, విద్యార్థులకు కాస్త ఉపశమనం కలిగింది.విద్యా ప్రమాణాల రీత్యా కూడా ఈ పాఠశాల ముందంజలో నే ఉంది.గడిచిన విద్యాసంవత్సరం లో తొమ్మిది మంది విద్యార్థులు వివిధ పోటీ పరీక్షలకు హాజరయ్యారు.అత్యుత్తమ ప్రతిభ చూపిన ఏడుగురువిద్యార్థులు ఏకలవ్యకు ఎంపిక కాగా,మిగిలిన ఇద్దరు గురుకులం( ఎంపి





రెసిడెన్షియల్)కు సెలెక్ట్ అయ్యారు.ఈ బడికి అవసరమైన క్రీడా మైదానం కూడా అంతంతమాత్రంగానే ఉంది.ఉన్న కాస్త స్థలంలోనే పిల్లలు ఆటలాడుతూ సర్దుకు పోతున్నారు.తాత్కాలికంగా రూపుదిద్దుకున్న షెడ్ల కు సున్నం వేసి అందంగా తీర్చిదిద్దడానికి ఏర్పాట్లు చేస్తున్నారు.ఈపాఠశాలలో ఓనమాలు దిద్దిన పలువురు వివిధ హోదాల్లో ప్రభుత్వం కొలువులుఅందిపుచ్చుకున్నారు.ప్రస్తుతం .రాజు( ప్రధానోపాధ్యాయులు)ముక్కి రామకృష్ణ .హరిశ్చంద్ర.అనంతరావు ఉపాధ్యాయులు గా విధులు నిర్వహిస్తున్నారు.గ్రామస్తులు,సహచర ఉపాధ్యాయుల ప్రోత్సాహం తోటే ఈ బడికి సంబంధించిన వసతి సమస్య ను పరిష్కారించుకోగలిగామని ముక్కి రామకృష్ణ మాష్టారు అభిప్రాయ పడ్డారు.

# గంజాయి రవాణా, చెలామణి, తెగిన జైలే.

- గత మూడు నెలల్లో రైళ్లలో గంజాయి రవాణా చేసే వారి పై పది కేసులు నమోదు.
- వంద కిలోల గంజాయి స్వాధీనం పద్నాలుగు మంది రిమాండ్.
- ఒరిస్సా తమిళనాడు రైలు మార్గంలో నిరంతరం ఈగల్ బృందం నిఘా.
- గంజాయి ముఠా లో ఎటువంటి వారైన జైలుకే
- జిల్లా ఈగల్ బృందం హెచ్చరిక.





**సింగరాయకొండ : ప్రజలకి చేరువ**

రైలు మార్గాన్ని అడ్డాగా చేసుకుని ఒరిస్సా నుండి తమిళ నాడు కి గంజాయి రవాణా, చెలామణి అరికట్టడం లో జిల్లా ఎస్పీ హర్షవర్ధన రాజు స్వీయ పర్యవేక్షణ లో ఈగల్ బృందం నిరంతర నిఘా ఏర్పాటు చేసి నియంత్రిస్తున్నారు. దానిలో భాగంగా నిఘా బృందాలు పసిగట్టి గురువారం ఎర్నాకులం లక్నో ఎక్స్ప్రెస్ లో ఆకారంగా గంజాయిని రవాణా చేస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకుని రిమాండ్ కి పంపారు. నిత్యం రైలు మార్గం ద్వారా గంజాయి రవాణా సమాచారంతో ఈగల్ బృందం దాడులను చేపట్టింది. గురువారం ఎర్నాకులం నుండి అక్రమంగా మూడు కిలోల గంజాయిని రవాణా చేస్తున్న ఎస్. గోవిందన్ ని అదుపులోకి తీసుకుని అతని వద్దనుండి 3 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకుని రిమాండ్ కి పంపారు. జిల్లా ఎస్పీ హర్షవర్ధన రాజు బాధ్యతలు చేపట్టిన నాటి నుండి ప్రజలనుండి వస్తున్న విన్నపాలకు ప్రాధాన్యత ఇచ్చి ఈగల్ బృందం సుధాకర్, ఎ ఎస్సై మహబూబ్ బాషా ఆద్వర్యం లో ఈగల్ బృందం దాడులు చేపట్టి గంజాయి అక్రమ రవాణాలో చెక్ పెడుతూ గత మూడు నెలల్లో గంజాయి చెలామణి చేస్తున్న పది మంది పై కేసులు నమోదు చేసి 14 మందిని అరెస్ట్ చేసి వారి వద్దనుండి 100 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకుని రిమాండ్ కి పంపారు. ఈ సందర్భంగా ఈగల్ బృందం సి ఐ సుధాకర్ మీడియా తో మాట్లాడుతూ జిల్లా ఎక్కడయినా ఎవరయినా గంజాయి రవాణా చెలామణి చేసినా, సేవించినా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినా జిల్లా ఎస్పీ హర్షవర్ధన రాజు ఆదేశాలతో కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# "మెగా జాబ్ మేళా ఉద్యోగ దిక్సూచి" కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది.

## ముఖ్యఅతిథిగా..ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్

- ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ (APSSDC) ఆధ్వర్యంలో




**నరసాపురం,.. పతాక శీర్షిక న్యూస్**

కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ మరియు నరసాపురం శాసనసభ్యులు శ్రీ బొమ్మిడి నాయకర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ నేటి సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో ముందుకు వస్తున్నారని, స్కిల్ డెవలప్మెంట్ ద్వారా వారికి మరిన్ని ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయని తెలిపారు. యువత, ముఖ్యంగా మహిళా విద్యార్థులు తమ ప్రతిభను వినియోగించి స్వయం సమృద్ధికి దారితీయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో మహిళా విద్యార్థులు, యువతులు పాల్గొని వివిధ కంపెనీల ప్రతినిధులతో ఇంటర్వ్యూలు నిర్వహించారు.కార్యక్రమంలో సూర్య కాలేజ్ కరస్పాండెంట్ బ్రహ్మాజీ, సూర్య కాలేజ్ ప్రిన్సిపల్, నాయకులు కోటిపల్లి వెంకటేశ్వరరావు, మైల వసంతరావు, నిప్పులేటి తారకరామారావు, దేశినీడి గంగాధర్, వెన్న నరేష్, వట్టిప్రోలు సతీష్, కాలేజీ నిర్వాహకులు, APSSDC అధికారులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.అలాగే జనసేన, టిడిపి, బిజెపి నాయకులు, జనసైనికులు, వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ (APSSDC) ఆధ్వర్యంలో నరసాపురం సూర్య కాలేజీలో "మెగా జాబ్ మేళా ఉద్యోగ దిక్సూచి" కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ మరియు నరసాపురం శాసనసభ్యులు శ్రీ బొమ్మిడి నాయకర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ నేటి సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో ముందుకు వస్తున్నారని, స్కిల్ డెవలప్మెంట్ ద్వారా వారికి మరిన్ని ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయని తెలిపారు. యువత, ముఖ్యంగా మహిళా విద్యార్థులు తమ ప్రతిభను వినియోగించి స్వయం సమృద్ధికి దారితీయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో మహిళా విద్యార్థులు, యువతులు పాల్గొని వివిధ కంపెనీల ప్రతినిధులతో ఇంటర్వ్యూలు నిర్వహించారు.కార్యక్రమంలో సూర్య కాలేజ్ కరస్పాండెంట్ బ్రహ్మాజీ, సూర్య కాలేజ్ ప్రిన్సిపల్, నాయకులు కోటిపల్లి వెంకటేశ్వరరావు, మైల వసంతరావు, నిప్పులేటి తారకరామారావు, దేశినీడి గంగాధర్, వెన్న నరేష్, వట్టిప్రోలు సతీష్, కాలేజీ నిర్వాహకులు, %ూూూణజ% అధికారులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.అలాగే జనసేన, టిడిపి, బిజెపి నాయకులు, జనసైనికులు, వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ మరియు నరసాపురం శాసనసభ్యులు శ్రీ బొమ్మిడి నాయకర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ నేటి సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో ముందుకు వస్తున్నారని, స్కిల్ డెవలప్మెంట్ ద్వారా వారికి మరిన్ని ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయని తెలిపారు. యువత, ముఖ్యంగా మహిళా విద్యార్థులు తమ ప్రతిభను వినియోగించి స్వయం సమృద్ధికి దారితీయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో మహిళా విద్యార్థులు, యువతులు పాల్గొని వివిధ కంపెనీల ప్రతినిధులతో ఇంటర్వ్యూలు నిర్వహించారు.కార్యక్రమంలో సూర్య కాలేజ్ కరస్పాండెంట్ బ్రహ్మాజీ, సూర్య కాలేజ్ ప్రిన్సిపల్, నాయకులు కోటిపల్లి వెంకటేశ్వరరావు, మైల వసంతరావు, నిప్పులేటి తారకరామారావు, దేశినీడి గంగాధర్, వెన్న నరేష్, వట్టిప్రోలు సతీష్, కాలేజీ నిర్వాహకులు, %ూూూణజ% అధికారులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.అలాగే జనసేన, టిడిపి, బిజెపి నాయకులు, జనసైనికులు, వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.